


ఎమ్మెల్యే చిట్టెంను భుజానెత్తుకొని డ్యాన్స్ చేస్తున్న అభిమానులు

# సీఎం ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్



సీఎం సభలో చిట్టెం రామ్మన్న సాంగ్‌కు డ్యాన్స్ చేస్తున్న మహిళలు



సీఎం సభకు కుటుంబ సభ్యులతో వచ్చిన కొత్తపల్లి వాసి

మాగనూర్, నవంబర్ 6: మండల కేంద్రం నుంచి మండల అధ్యక్షుడు ఎ ల్లారెడ్డి అధ్వర్యంలో సోమవారం మఖ్తల్ నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం ప్రజా అశీర్వాద సభకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అభిమానులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మాగనూర్ జెడ్పీటీసీ వెంకటయ్య, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆ యా గ్రామ సర్పంచులు నాయకులు మధుసూదన్ రెడ్డి, బసంత్‌రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా రు.

# ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ చేస్తాం

- సీఎం కేసీఆర్ హామీతో హర్షధ్వానాలతో మార్మోగిన మక్తల్ ఆశీర్వాద సభ
- చిట్టెం రామన్నకు జేజేలు పలికిన ఆత్మకూరు, అమరచింత ప్రజలు



సీఎం హామీతో జేజేలు పలుకుతున్న మక్తల్ ప్రజా ఆశీర్వాద సభ హాజరైన ప్రజలు

ఆత్మకూరు, నవంబర్ 6 : ఆత్మకూరు ప్రజల చిరకాల ఆకాంక్ష రెవెన్యూ డివిజన్ కల సాకారనున్నది. సాక్షాత్తు సీఎం సీఎం కేసీఆర్ నోట పలికిన పలుకుతో ఆత్మకూరు ప్రాంత ప్రజలు పులకించి పోయారు. సోమవారం మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఆత్మకూరును తప్పక రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీఇచ్చారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే జీవోను విడుదల చేసి ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా గుర్తిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ నోట ఈ హామీ రావడంతో ఆత్మకూరు, అమరచింతతో పాటు సమీప మండల్లాల ప్రజలు హర్షద్వానాలతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. సభ మొత్తం జై రామన్న, జై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఆత్మకూరు మండల నాయకులు సభ స్టేజీపైనే సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం చేశారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయమని స్పష్టంచేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ నేతృత్వంలో మండలం నుంచి సభకు 350 వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసి శివరంజని, మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్‌గౌడ్, ప్రజాప్రతిని ధులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అలరించిన ఏపూరి సోమన్న ఆటాపాట



నారాయణపేట ప్రజా ఆశీర్వాద సభలో పాటపాడుతున్న ఏపూరి సోమన్న

ధన్వాడ, నవంబర్ 6 : నారాయణపేట జిల్లాకేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ ఉద్యమ గాయకుడు ఏపూరి సోమన్న ఆటా పాటలతో ఉర్రూతలూగించారు. గులాబీల జెండాలే రామక్క.. గుర్తుల గుర్తుంచుకో రామక్క, సారే రావాలి.. మళ్లీ సారే గెలివాలంటూ సాగిన పాటలతో సభా ప్రాంగణం జోష్‌తో నిండిపోయింది. పల్లెపల్లెనా సంక్షేమ పథకాలు, ప్రగతి పథాన తెలంగాణ అంటూ పాడిన పాటతో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని కండ్లకు కట్టినట్లు పాడారు. జబ్బకు సంచి చేతుల జెండా పాటలకు కార్యకర్తలు తమ చేతిలో ఉన్న గులాబీ జెండాలను ఊపుతూ ఉత్సాహంతో డ్యాన్సులు చేశారు. కేసీఆర్ మళ్లీ మీరే సీఎం సార్ అంటూ పాడిన పాటకు కళాకారులతో పాటు సభపై ఉన్న వారు కూడా నృత్యాలు చేశారు. అంతకు ముందు రంగన్న పాడిన పాటలు కూడా కార్యకర్తలను ఉత్సాహపరిచాయి.

### దళారుల పాలన వద్దు



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ దళారుల పాలన వస్తుంది. దళారులను నమ్మి గతంలో మోసం పోయినం. మళ్లీ మాకు ఆ రోజులు వద్దు. మాకు మంచి పాలన చేస్తున్న కేసీఆర్ సారే కావాలి. కాంగ్రెస్ చెప్పే మాటలు రైతులు ఎవరూ వినరు. గతంలో పాలించిన కాంగ్రెస్‌తో రైతులు విసిగిపోయారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పైనే రైతులకు భరోసా కలిగింది.

**- నర్సిములు, రైతు, పుసాల్‌పాడ్ , మరికల్ మండలం, నారాయణ పేట జిల్లా**

### కులవృత్తులకు చేయూత



సీఎం కేసీఆర్ సారూ కులవృత్తులవారికి చేయూతనిచ్చారు. మాకు గొర్రెలను పంపిణీ చేశారు. దీంతో మాకుటుంబం గొర్రెలను పెంచి జీవనోపాధి పొందుతున్నాం. కులవృత్తులను ఆదరిస్తున్న కేసీఆర్ సార్‌ను మళ్లీ గెలిపించుకుంటాం. పేట ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి ద్వారా గొర్రెలను పొందినాం. మళ్లీ మేము కారునే గెలిపిస్తాము. కాంగ్రెస్ గెలిస్తే అధోగతి పాలే.

**-రాములు,గొర్రెల కాపరి, మరికల్ మండలం, నారాయణపేట జిల్లా**

### కరెంట్ కష్టాలు మాకొద్దు..



కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రైతులకు కేవలం 5గంటల కరెంట్ ఇస్తుంది. అదే తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్నరు. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ కష్టాలు వస్తాయని కేసీఆర్ చెప్పారు. మేము కుడా ప్రత్యక్షంగా చుస్తున్నాం. మాకు కాంగ్రెస్ పార్టీ వద్దు. కారు పార్టీ ముద్దు. రైతులకోసం తపిస్తున్న కేసీఆర్ సారే మళ్లీ గెలుస్తారు.

**- మోహన్‌రెడ్డి, రైతు, రాంపూర్ గ్రామం, కోయిల్‌కొండ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా**

### రైతుల సంక్షేమానికే రైతుబంధు



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు బంద్ అయితది. మాకు ఆ పార్టీ వద్దు. సీఎం సారు చెప్పినట్లు మేము కారు గుర్తునే గెలిపించుకుంటాం. రైతుబంధు వచ్చిన కానుంచి మేము బయట పెట్టుబడికి అప్పు తెవడం బంద్ చేసినం. కేసీఆర్ సారు వేస్తున్న రైతుబంధుతోనే వ్యవసాయం చేస్తున్నం. కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం. మాకు కర్ణాటక కష్టాలు వద్దు, మేము బీఆర్‌ఎస్ వెంటే ఉంటాం.

**- పద్మమ్మ, రైతు, చంద్రాస్‌పల్లి గ్రామం, కోయిల్‌కొండ మండలం , మహబూబ్‌నగర్ జిల్లా**

### ధరణి రద్దు చేస్తే రైతులకు నష్టం



కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామంటున్నారు. ధరణి రద్దు చెస్తే రైతులకు కష్టాలు తప్పవు. గతంలో పాసుబుక్‌ల కోసం పైరవీలు చేసి డబ్బులు ఇచ్చేవాళ్లం. ధరణి వచ్చాక ఇంటికి పాస్‌బుక్‌లు వస్తున్నాయి. కాంగ్రెస్ వారు గెలిస్తే ధరణి రద్దు చేసి రైతులను కష్టాల పాలు చేస్తరు. మేము కేసీఆర్ సారు వెంటే ఉంటాం. ధరణి వచ్చాకే మా భూములకు రక్షణ ఉంది.

**– బాలప్ప, రైతు, కొండపూర్, ధన్వాడ మండలం, నారాయణ పేట జిల్లా**

### కేసీఆర్ బీమాతో మాకు ధీమా



సీఎం కేసీఆర్ భూమిలేని వారికి కేసీఆర్ బీమా ఇస్తామన్నారు. భూమి లేని పేదలు మరణిస్తే రూ.5లక్షల బీమా వస్తుంది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే పేదల కుటుంబాలు బజారున పడుతాయి. మా కుటుంబాలకు కేసీఆర్ సారు ప్రకటించిన బీమాతో దీమాగా బతుకుతాం. రైతులకు రైతు బీమా ఇస్తున్నట్లు భూమి లేని వారికి కేసీఆర్ బీమా వల్ల లాభాలు ఉంటాయి. పేదల కుటుంబాలకు భరోసా కలుగుతుంది.

**- గడ్డం ఉమా, గృహిణి, నారాయణపేట**

### బీఆర్‌ఎస్‌తోనే మైనార్టీలకు సంక్షేమం.



బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమంలో మైనార్టీలకు పెద్దపీట వేసింది. షాదీ ముబాకర్, మైనార్టీ బంధు మాకు వరంగా మారింది. అదే విధంగా మైనార్టీ గురుకుల పాఠశాలలు, రంజాన్ పండగ సందర్భంగా పేదలకు ప్రభుత్వం ద్వారా తోఫా ఇస్తున్నారు. ప్రభుత్వమే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయించడం గర్వంగా ఉంది.

**-వలీమొద్దీన్, పెద్దపొర్ల, ఊట్కూర్ మండలం**

### 'కల్యాణలక్ష్మి' సాయం అందింది



బీఆర్‌ఎస్ ప్రభుత్వం ద్వారా నా కుటుంబంలో కూతురు పెండ్లికి ఆర్థిక సాయం అందింది. నేను ఎల్లప్పుడు కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటా. నా కూతురు వివాహం కోసం చాలా ఇబ్బందులు పడ్డాం. పెండ్లి జరిగిన కొద్ది రోజులకు కల్యాణలక్ష్మితో లక్షా పదహారు వేలు వచ్చాయి. అప్పులు కట్టుకున్నాం.

**-వెంకటమ్మ, ఎల్లంపల్లి , నర్వ మండలం**

### ప్రతి గడపకూ లబ్ధి చేకూరింది



బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకూ ఏదో రకంగా లబ్ధి చేకూరింది. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశ విదేశాల్లో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుంది. నా ఓటు కేసీఆర్‌కే కారు గుర్తుకు ఓటేస్తా. మళ్లీ సారు సర్కారు కారు రావాలి.

**-రవితేజ, ఉప్పర్‌పల్లి , మక్తల్ మండలం**

### 'పాలమూరు'తో మా పొలాలకు సాగునీరు



పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుతో మాపొలాలకు నీరు వస్తుంది, మాకు మూడు పంటలకు నీరు వస్తే రైతులు ఖుషిగా ఉంటారు. నారాయణపేటలోని జయమ్మ చెరువు కూడా నిండుతది. మేము కేసీఆర్ సారు మా టాలు నమ్ముతాం. కాంగ్రెస్ వారి మాటలు నమ్మం. పేట అభివృద్ధికి ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి చేసిన కృషిని మరువం, మళ్లీ సారు గెలివాలి.

**- లక్ష్మి, చిన్నజట్రం, నారాయణపేట మండలం**